క్లుప్తంగా

నేడు వ్యవసాయ మార్కెట్ బంద్

మహబూబాబాద్ రూరల్: అకాల వర్షం కారణంగా మార్కెట్ యార్డులో క్రయవిక్రయాల అనంతరం ఎక్కడి సరుకుల తరలింపు అక్కడే నిలిచిపోయినందున మంగళవారం వ్యవసాయ మార్కెట్ బంద్ చేస్తున్నామని మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్ సోమవారం తెలిపారు.

కుల ధ్రువీకరణ పత్రాలు అందజేయాలి

కొత్తగూడ: ఎస్సీ, ఎస్టీ విద్యుత్ వినియోగదారులు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వకుంటే బిల్లు చెల్లించాల్సి వస్తుందని ట్రాన్స్‌కో ఏఈ సురేష్ అన్నారు. సోమవారం ఆయన వివరాలు వెల్లడించారు. కొత్తగూడ, గంగారం మండలాల పరిధిలో వంద యూనిట్లలోపు వాడుకునే ఎస్సీ, ఎస్టీ విద్యుత్ వినియోగదారుల సబ్సిడీ రూ.3కోట్లు మంజూరై సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వకపోవడంతో వారి ఖాతాల్లో జమ కావడం లేదన్నారు. మూడు రోజుల్లో ధ్రువీకరణ పత్రాలు తమ కార్యాలయంలో అందజేయాలని లేదంటే విద్యుత్ బిల్లులు పూర్తి స్థాయిలో వసూలు చేయాల్సి వస్తుందన్నారు.

మిర్చి కొనుగోళ్లపై చర్చలు విఫలం

కేసముద్రం: కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో మిర్చి కొనుగోళ్లపై వ్యాపారస్తులు, రైతుసంఘం నాయకులతో సోమవారం జరిపిన చర్చలు విఫలమయ్యాయి. మార్కెట్ చైర్‌పర్సన్ నీలం సుహాసినిదుర్గేష్, స్పెషల్‌గ్రేడ్ సెక్రటరీ అమరలింగేశ్వర్‌రావు సమక్షంలో జరిపిన చర్చల్లో, వ్యాపారులు పాత పద్ధతిలోనే మిర్చిని ఖరీదు చేస్తామని చెప్పుకొచ్చారు. కార్యక్రమంలో డైరెక్టర్లు జాటోత్ హరీష్‌నాయక్, కూన భద్రాద్రి, వేణుగోపాల్‌రెడ్డి, వ్యాపారస్తులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, చిదురాల వసంతరావు, సంకెపల్లి జనార్దన్‌రెడ్డి, బాబ్జి, శ్రీరాంకిరణ్, నాగరాజు, సట్ల శ్రీను పాల్గొన్నారు.

ముగిసిన బ్రహ్మోత్సవాలు

గూడూరు: మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీ నారాయణస్వామి దేవాలయంలో వారం రోజులుగా కొనసాగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం రాత్రితో ముగిశాయి. రాత్రి శ్రీలక్ష్మీనారాయణస్వామిని శేషవాహనంపై మేళతాళాల నడుమ గ్రామంలో ఊరేగించగా, భక్తులు మంగళహారతులు ఇచ్చి వేడుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు, సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్, సనాతన శివాలయ చైర్మన్ డాక్టర్ ఏపూరు రవీందర్‌రెడ్డి, లక్ష్మీనారాయణస్వామి పాల్గొన్నారు.

పోచంపల్లి వాసికి డాక్టరేట్



పెద్దవంగర: మండలంలోని పోచంపల్లి గ్రామ వాసి పస్నీరు అశోక్ కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి మ్యాథ్స్ విభాగంలో డాక్టరేట్ అందుకున్నారు. 'ఏ స్టడీ ఆన్ రిలేబిలిటీ ఆఫ్ మల్టీ కంపోనెంట్ సిస్టమ్' అనే అంశంపై పరిశోధన నిర్వహించి పీహెచ్‌డీ అందుకున్నారు.

రెగ్యులరైజ్ చేయాలి



మహబూబాబాద్: వైద్య ఆరోగ్య శాఖలో విధులు నిర్వహిస్తున్న ఏఎన్‌ఎంలందరినీ రెగ్యులరైజ్ చేయాలని సీఐటీయూ అధ్యక్ష, కార్యదర్శి ఆకుల రాజు, కె.ఉపేందర్ డిమాండ్ చేశారు. సీఐటీయూ అనుబంధ తెలంగాణ యునైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేసి కలెక్టర్ కె.శశాంకకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సువర్ణ, జ్యోతి, సుమ, భాగ్య, వనిత, శ్రీమతి, సునీత పాల్గొన్నారు.

కల్యాణ మహోత్సవం

పెద్దవంగర: మండలంలో వడ్డెకొత్తపల్లి గ్రామంలో సోమవారం యాదవుల కులదైవం అయిన బీరప్ప కామరతి దేవతల కల్యాణ మహోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఎర్రబెల్లి ఉషా దయాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యే సుధాకర్‌రావు, రామచంద్రయ్య పాల్గొన్నారు.

సకాలంలో కొనుగోళ్లు చేపట్టాలి

మహబూబాబాద్ రూరల్: రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకురాగానే సకాలంలో కొనుగోళ్లు జరపాలని మహబూబాబాద్ పీఏసీఎస్ చైర్మన్ నాయిని రంజిత్ అన్నారు. మహబూబాబాద్ మండలంలోని జంగిలిగొండ గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మన్ నాయిని రంజిత్ సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ గుండా రాజశేఖర్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తేళ్ల శ్రీనివాస్, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లూనావత్ అశోక్, పీఏసీఎస్ డైరెక్టర్ నలమాస విజయసుధాకర్, ఏఈఓ రాజ్యలక్ష్మి, సర్పంచ్ పంజాల యాకసాయిలు, తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడ: మక్కలు, వరిధాన్యం విక్రయించేందుకు రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ చందా నరేష్ సూచించారు. సోమవారం మండకేంద్రంలోని ఎస్‌ఎంహెచ్‌లో జీసీసీ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. వేలుబెల్లిలో సర్పంచ్ వజ్జ వెంకటలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు సంతోషారాణి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.

కురవి: మండలంలోని గుండ్రాతిమడుగు(విలేజి) గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో సోమవారం వరిధాన్యం, మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాలను సొసైటీ చైర్మన్ గార్లపాటి వెంకటరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి వెంకన్న, రైతుబంధు గ్రామ కోఆర్డినేటర్ బస్వ శ్రీనివాస్, మానుకోట ఏఎంసీ డైరెక్టర్ గార్లపాటి భరద్వాజ్ రెడ్డి, ఏఈఓ రమేష్, రైతులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ రూరల్: కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న చైర్మన్ రంజిత్



కొత్తగూడ: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ నరేష్



పెద్దవంగర: ధాన్యం పరిశీలిస్తున్న ఆర్డీఓ రమేష్



కురవి: ప్రారంభిస్తున్న వెంకట్‌రెడ్డి

కొనుగోళ్లను వేగవంతం చేయాలి

పెద్దవంగర: ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని తొర్రూరు ఆర్డీఓ రమేష్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని అవుతపురం, పోచంపల్లి, గంట్లకుంట్ల, వడ్డెకొత్తపల్లి గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ రమేష్‌బాబుతో కలిసి సందర్శించారు. పలురికార్డులను పరిశీలించి ధాన్యం తరలింపు ఏర్పాట్లపై ఆరాతీశారు. కార్యక్రమంలో ఏఓ కుమార్‌యాదవ్, ఏపీఎం నరేంద్ర కుమార్, సర్పంచ్‌లు చింతల భాస్కర్, నెమరుగొమ్ముల ప్రవీణ్‌రావు పాల్గొన్నారు.

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

బయ్యారం: ఆరు వారాలుగా రాష్ట్రంలో కురుస్తున్న అకాల వర్షాలు, వడగండ్ల వానలకు రైతులు దారుణంగా నష్టపోయారని, తక్షణమే రైతులకు ఎకరానికి రూ.30వేల చొప్పున పరిహారం చెల్లించాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి గౌని ఐలయ్య డిమాండ్ చేశారు. సంఘం పిలుపుమేరకు సోమవారం బయ్యారం మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించిన అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. మండల, జిల్లా కేంద్రాల్లో 9, 10వ తేదీల్లో ప్రదర్శనలు చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు సనప పొమ్మయ్య, మండల అధ్యక్షుడు రామగిరి భిక్షం, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ సబ్‌డివిజన్ కార్యదర్శి మోకాళ్ల మురళీకృష్ణ, నాయకులు నాగేశ్వర్‌రావు, సమ్మయ్య, వీరభద్రం, నాగేశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడ: అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ(ఎంఎల్), న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈసందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జు దేవేందర్ మాట్లాడుతూ.. ఆరుగాలం కష్టించి పండించిన పంట వర్షం పాలైందన్నారు. రైతుకు ఎకరాకు రూ.50వేల ఆర్థిక సాయం అందించాలని కోరారు. అనంతరం తహసీల్దార్ చందా నరేష్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు వెంకటయ్య, శ్రీశైలం, యుగేందర్, నర్సక్క, సోమయ్య పాల్గొన్నారు.



కొత్తగూడ: మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహిస్తున్న రైతులు

మహాసభ కరపత్రాల ఆవిష్కరణ

నెహ్రూసెంటర్: చాకలి కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చాలని చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కొత్తకొండ శ్రీలక్ష్మి అన్నారు. జిల్లా కేంద్రంలో సంఘం జిల్లా అధ్యక్షుడు పసునాది విజయ్ అధ్యక్షతన సోమవారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీలక్ష్మి మాట్లాడుతూ.. చాకలి బంధు పథకాన్ని ప్రారంభించాలన్నారు. ఈనెల 28వ తేదీన సమితి 6వ వార్షికోత్సవ మహాసభను హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏదునూరి వెంకన్న, రాష్ట్ర కార్యదర్శి ముదిగొండ వెంకటప్పయ్య, పసునాది నారాయణ, పాపయ్య, స్వరూప, మహేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సంఘం బాధ్యులు

సభకు తరలిన నాయకులు

గార్ల/పెద్దవంగర: హైదరాబాద్ నిరుద్యోగ నిరసన సభకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నిరుద్యోగులు వాహనాల ద్వారా సోమవారం తరలివెళ్లారు. పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణగౌడ్, ఎంపీటీసీ వెంకట్‌లాల్, నానిగౌడ్, రాము, హరి, సుందర్, మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, పట్టణ అధ్యక్షులు అన్నారపు శ్రీనువాస్, మండల ఉపాధ్యక్షుడు రంగ మురళి, తదితరులు వెళ్లారు.

పరీక్ష ఫీజు చెల్లించాలి

గార్ల: ఈనెల 12వ తేదీ లోపు అంబేడ్కర్ ఓపెన్ డిగ్రీ సెమిస్టర్ పరీక్ష ఫీజు చెల్లించాలని గార్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.నరసమ్మ సోమవారం తెలిపారు. ఓపెన్ డిగ్రీ ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరం పరీక్షలు ఈనెల 31నుంచి జూన్ 22వరకు స్థానిక డిగ్రీ కళాశాలలో కొనసాగుతాయని ఆమె పేర్కొన్నారు.

ఫౌంటెన్‌గా 'మిషన్ భగీరథ'



గూడూరు: మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీతో వాటర్ ఫాల్‌గా కనువిందు చేసిన సంఘటన మండలంలోని బొద్దుగొండ సమీప జాతీయ రహదారి పక్కన సోమవారం జరిగింది. లీక్‌పై గ్రామస్తులు మిషన్ భగీరథ అధికారులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు.

స్వామివారికి పట్టువస్త్రాల సమర్పణ



స్వామి వారికి పట్టువస్త్రాలు తీసుకొస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

నెల్లికుదురు: మండలంలోని నర్సింహులగూడెం గ్రామం కోరగట్టు లక్ష్మీనరసింహస్వామి జాతరలో మూడో రోజు ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ స్థానిక నాయకులతో కలిసి సోమవారం పాల్గొన్నారు. స్వామి కల్యాణ మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే పట్టు వస్త్రాలు అందించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పలయ్య, జెడ్పీటీసీ సభ్యుడు మేకపోతుల శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, మండల అధ్యక్షుడు పరుపాటి వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు వేశాల కృష్ణయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని ధర్నా

గార్ల: మండలంలో నేటికి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించని మార్కెట్ అధికారులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జడ సత్యనారాయణ మాట్లాడారు. రైతులు యాసంగి పంట కోసి ధాన్యం ఆరబోసుకొని 20రోజులు కావస్తున్నా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కుసిని బాబూరావు, మల్లేష్, చిన్నబజారు, శంకర్, భావ్ సింగ్, శ్రీరాములు, రవి, తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న ఏఐకేఎంఎస్ నాయకులు

నివాళి

బయ్యారం: సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకుడు, ఇనుపరాయిగని కార్మిక నాయకుడు గడ్డం నరసయ్య వర్ధంతి వేడుకలను పార్టీ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పీవైఎల్ రాష్ట్ర నాయకుడు వీరభద్రం, నాయకులు మురళీకృష్ణ, పొమ్మయ్య, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

కేసముద్రం: కేసముద్రంస్టేషన్ జెడ్పీఎస్‌ఎస్‌లో కొంతకాలంగా టీచర్‌గా పనిచేసిన వసుంధర ఆదివారం రాత్రి హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో మృతి చెందింది. ఈమేరకు సోమవారం పూర్వ విద్యార్థులు నివాళులర్పించారు. కార్యక్రమంలో నోడల్ హెచ్‌ఎం జగన్మోహన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు వీరునాయక్, పూర్వ విద్యార్థులు సర్పంచ్ శ్రీనివాస్, వీరన్న, శ్రీను, నగేష్ పాల్గొన్నారు.

దోషులను కఠినంగా శిక్షించాలి

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఈదులపూసపల్లి గ్రామంలో శనివారం రాత్రి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఉమర్‌ది అనుమానాస్పద మృతి కాదని, అది హత్యేనని ఆరోపిస్తూ అతడి బంధువులు, కుటుంబ సభ్యులు ఆదివారం మృతదేహంతో ఇంటి వద్దే ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. కాగా సోమవారం ఉదయం మృతుడి పెద్దనాన్న అఖిల్ పాష మాట్లాడుతూ.. ఉమర్‌ను అతడి తల్లి ఆశ, ఆమె తరుపు బంధువులు హత్య చేసి ఎవరో హత్య చేశారని మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఉమర్ హత్యకు కారణమైన దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఉమర్‌మృతికి కారకులైన వారిని తప్పనిసరిగా గుర్తించి శిక్షపడే విధంగా చర్యలు తీసుకుంటామని పోలీసులు హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు. అనంతరం మృతుడి అంత్యక్రియలు నిర్వహించారు.



మాట్లాడుతున్న అఖిల్‌పాషా

భగీరథ పనులు త్వరగా పూర్తిచేయాలి



అధికారులతో ఫోన్‌లో మాట్లాడుతున్న చైర్మన్

మహబూబాబాద్: మిషన్‌భగీరథ పనులు త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం స్వచ్ఛ భారత్ స్టడీ టూర్, మిషన్ భగీరథ పనులపై సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను కూడా త్వరగా పూర్తి చేయాలన్నారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని ప్రజలు కూడా సహకరించాలని కోరారు. 19వార్డులో జీఓ 58కు సంబంధించిన పట్టాలను చైర్మన్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మహ్మద్‌ఫరీద్, కమిషనర్ ప్రసన్నరాణి, ఫ్లోర్ లీడర్లు చిట్యాల జనార్దన్, బి.అజయ్‌సారథి రెడ్డి, డీఈ సీహెచ్ ఉపేందర్, ఏఈ సురేష్, అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సృజనాత్మకతను వెలికితీసేందుకే శిక్షణ

మరిపెడ: విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకే వేసవిశిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయుడు ఉపేందర్‌రెడ్డి అన్నారు. మరిపెడ జెడ్పీ హైస్కూల్‌లో హెచ్‌ఎం అనంతరావుతో కలిసి సోమవారం శిక్షణ తరగతులు ప్రారంభించారు. కార్యక్రమంలో మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ ఎలియట్ ప్రేమ్‌కుమార్, తానంచర్ల హెచ్‌ఎం జనార్దన్, లింగాల మహేష్‌గౌడ్, దేవేందర్, రాజకుమారి, మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

దోర్నకల్: జెడ్పీహెచ్‌ఎస్‌లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఏర్పాటు చేసిన వేసవి శిక్షణా శిబిరంను సోమవారం మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న శిక్షణా శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఈఓ ఫూల్‌చంద్, విద్యాశాఖ కోఆర్డినేటర్ విత్తనాల సుధాకర్, శిబిరం ఇన్‌చార్జ్ వెంపటి సీతారాములు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కృష్ణభాను, హెచ్‌ఎంలు మరియామాణిక్యం, ఆంగోత్ లక్ష్మ, తలారి విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు.



మరిపెడ: మాట్లాడుతున్న ఉపేందర్‌రెడ్డి

సంక్షిప్త సమాచారం

రాష్ట్ర కమిటీ సభ్యుడిగా బాబు



గార్ల: తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడిగా మండలంలోని నగరం గ్రామానికి చెందిన చింత బాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భద్రాచలంలో ఈనెల 6, 7వ తేదీన జరిగిన సంఘం రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు.

ఆధార్‌సెంటర్ ఏర్పాటు

మరిపెడ: మరిపెడ పోస్టాఫీసులో ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు సబ్‌పోస్ట్‌మాస్టర్ జాటోతు యాకూబ్ తెలిపారు. మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు సెల్ నంబర్ 77807 37122ను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో పోస్టల్ అసిస్టెంట్ సుధాకర్, ఆధార్ ఆపరేటర్ వినోద్‌కుమార్, వెంకన్న, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

చెక్కు పంపిణీ

కొత్తగూడ: విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన చెరువుముందుతండా గ్రామస్తుడు ధరావత్ లక్పతి(40) కుటుంబానికి విద్యుత్ శాఖ ద్వారా మంజూరైన రూ.5లక్షల చెక్కును సోమవారం ఏడీ కవిత అందజేశారు. ఏఈ సురేష్ పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ చెక్కుల పంపిణీ

చిన్నగూడూరు: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు రవిచంద్ర, ఎంపీపీ పద్మ వెంకట్ రెడ్డితో కలిసి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎంపీఓ యాకయ్య పాల్గొన్నారు.

నోట్‌బుక్స్ పంపిణీ

కురవి: మండలంలోని రాజోలు శివారు హరిదాసు తండా జీపీ పరిధిలోని బాలుతండాలో పేద విద్యార్థులకు నోట్‌బుక్స్, పలకలు, పెన్నులు ఉచితంగా గ్లోబల్ పీస్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్య బాలునాయక్ సోమవారం పంపిణీ చేశారు. సంస్థ కోశాధికారి రాంబాబునాయక్, సురేష్, అజయ్‌నాయక్, అరవింద్ పాల్గొన్నారు.

న్యాక్ గుర్తింపునకు కృషి చేయాలి

తొర్రూరు: కళాశాలలు న్యాక్ గుర్తింపు కోసం కృషి చేయాలని కళాశాల విద్య ఏజీఓ చారి అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో న్యాక్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈనెల 15, 16, 17 తేదీల్లో న్యాక్ బృందం తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బానోతు రెడ్డి, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ వెంకటరమణ, అధ్యాపకులు సునీత, రోహిణి, వెంకన్న, శారద, రమేష్ పాల్గొన్నారు.

భూమిపత్రం అందజేత

దంతాలపల్లి: మండలం కేంద్రంలో ఆరోగ్య ఉపకేంద్రం నిర్మాణానికి సోమవారం జిల్లా ఆరోగ్య ఉపాధి అధికారి మురళీధర్‌కు భూమిపత్రం వైద్య శిబ్బంది అందజేశారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ బాలాజీ, సిబ్బంది చలపతి, సత్యనారాయణ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

అసత్య ఆరోపణలు మానుకోవాలి

కురవి: మేడే సందర్భంగా ర్యాలీని చూసి ఓర్వలేక సీపీఎంపై అసత్య ఆరోపణలు చేయడం బీఆర్‌ఎస్ పార్టీ మానుకోవాలని సీపీఎం రాజోలు గ్రామ శాఖ కార్యదర్శి నాళం వెంకన్న, నాయకులు ఎస్‌కె మల్సూర్, రాయల మనోహర్, గొల్లపల్లి కృష్ణలు సోమవారం ఒక సంయుక్త ప్రకటనలో ఖండించారు.

ఉపాధిని నిర్వీర్యం చేసే కుట్ర

మరిపెడ రూరల్: ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న ఆరోపించారు. సోమవారం మండలంలోని గాలివారిగూడెంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులు పరిశీలించి, కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా రోజుకు రూ.600 కూలి డబ్బులు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సోమయ్య, మహేష్, చంద్రయ్య, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ ఆడుతూ నిరసన

గార్ల: వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ సోమవారం గార్లలో వీఓఏలు బతుకమ్మ ఆడుతూ నిరసన తెలిపారు. సమస్యలు పరిష్కరించే వరకు ధర్నా కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాసరావు, వీఓఏలు వినోద, స్వాతి, ఉమ, జ్యోతి, మనోహర్, రమ, నిరోష, సునీత, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌కు రుణపడి ఉంటాం

దోర్నకల్: మారుమూల ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్యాన్ని అందిస్తున్న సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటామని అందనాలపాడు సర్పంచ్ ఆంగోత్ మోహన్ తెలిపారు. మండలంలోని అందనాలపాడు గ్రామ ప్రభుత్వ పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన కంటి వెలుగుశిబిరాన్ని సర్పంచ్ ప్రారంభించాడు. కార్యక్రమంలో శిబిరం వైద్యురాలు డాక్టర్ ప్రియాంక, హెల్త్ సూపర్‌వైజర్ వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

ఎండదెబ్బకు రైతుకు అస్వస్థత

మరిపెడ రూరల్: మండలంలోని వీరారం గ్రామానికి చెందిన రైతు ఏర్పుల లింగయ్య పొలం వద్ద మండుటెండలో హార్వెస్టర్‌తో వరి కోయిస్తున్నాడు. ఈ క్రమంలో ఎండ దెబ్బతో అస్వస్థతకు గురయ్యాడు. కుటుంబ సభ్యులు వెంటనే మరిపెడలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స అందించారు.

సమస్యలు పరిష్కరించాలి

చిన్నగూడూరు: గ్రామపంచాయతీ సిబ్బంది, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పౌర, మానవ హక్కుల సంస్థ రాష్ట్ర కార్యదర్శి ధరంసోత్ రాంచందర్ నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో పంచాయతీ సిబ్బంది, కార్మికులు నిర్వహిస్తున్న సమ్మెకు మద్దతు తెలిపారు.

పరామర్శ

మరిపెడ రూరల్: గిరిపురం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు రంగయ్య కొంతకాలంగా నడుమునొప్పితో బాధపడుతూ ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకున్నాడు. సోమవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రంగయ్యను పరామర్శించారు.

క్రైం కార్నర్..

పిడుగుపాటుకు ఎద్దుల మృత్యువాత



కురవి: పిడుగుపడి రెండు ఎద్దు మృత్యువాతకు గురైన సంఘటన గుండ్రాతిమడుగు(విలేజి) శివారు పెద్దతండా జీపీలో సోమవారం జరిగింది. వివరాలు.. పెద్ద తండాకు చెందిన గుగులోత్ దాలు, గుగులోత్ నెహ్రూలకు చెందిన ఎద్దులు మేత కోసం ఊరి బయటకు వెళ్లాయి. మెరుపులతో కూడిన వర్షం రావడంతో చెట్ల కింద ఉన్న ఎద్దులపై పిడుగు పడింది. అవి అక్కడికక్కడే మృతి చెందాయి. వాటి విలువ సుమారు రూ.1.60లక్షలు ఉంటుందని రైతులు రోదిస్తూ తెలిపారు.

పాడిగేదె మృతి..

కురవి: మండలంలోని కొత్తూరు(జీ) శివారు తాట్య తండా గ్రామానికి చెందిన భూక్య సుధాకర్ అనే రైతుకు చెందిన పాడి గేదెను వ్యవసాయ క్షేత్రం వద్ద వేప చెట్టు కింద కట్టేసి ఉంచాడు. ఉరుములు, మెరుపులలో పిడుగు పడడంతో పాడిగేదె మృతి చెందింది. గేదె విలువ సుమారు రూ.80వేలు ఉంటుందని, పరిహారం చెల్లించాలని బాధితుడు ప్రభుత్వాన్ని కోరాడు.

కేసు నమోదు

దంతాలపల్లి: మండలకేంద్రంలో ఈనెల 6న కారు, బైకు ఢీకొన్న సంఘటనలో కేసు నమోదు చేసినట్లు ఎస్సై కూచిపుడి జగదీష్ సోమవారం తెలిపారు. మండలంలోని నిదానపురం గ్రామానికి చెందిన పెండ్యాల మనోజ్, ఇమ్మడి పవన్‌కళ్యాణ్ బైకుపై తొర్రూరు వెళ్తున్నారు. వేములపల్లి గ్రామానికి చెందిన నాగిరెడ్డి సంజీవరెడ్డి కారు బైకును ఢీకొనడంతో మనోజ్‌కు, పవన్‌కళ్యాణ్‌కు గాయాలయ్యాయి. మనోజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మానుకోటలో ఐదుచోట్ల చోరీకి యత్నం

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని కృష్ణ కాలనీ, బ్యాంకు కాలనీ రోడ్డు ప్రాంతాల్లో గుర్తు తెలియని వ్యక్తులు ఐదు ఇళ్లలో ఆదివారం అర్ధ రాత్రి చోరీలకు యత్నించారని స్థానికులు తెలిపారు. ఈవిషయమై టౌన్ సీఐ వై.సతీష్‌ను వివరణ కోరగా బాధితులు ఎవరూ ఫిర్యాదు చేయలేదన్నారు. అయినప్పటికీ తమకు వచ్చిన సమాచారం మేరకు పట్టణంలో చోరీలు జరగకుండా రాత్రిపూట గస్తీ పెంచుతామని తెలిపారు.

బెల్లం పట్టివేత

కేసముద్రం: అక్రమంగా ద్విచక్రవాహనంపై తరలిస్తున్న 1.50 క్వింటాళ్ల నల్లబెల్లాన్ని పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం.. నెక్కొండ మండలానికి చెందిన ఆంగోతు ప్రశాంత్, గుగులోతు శ్రీనుతోపాటు, మరో మహిళ కలిసి, కేసముద్రంస్టేషన్ నుంచి బైక్‌పై క్వింటన్నర బెల్లం, 10 కేజీల పట్టిక తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

వర్షానికి విరిగిన చెట్లు.. రాకపోకలకు అంతరాయం



కురవి: భద్రాచలం ప్రధాన రహదారిపై..



మహబూబాబాద్ రూరల్: రోడ్డుపై విరిగి పడిన చెట్టు

కురవి: అకాలవర్షం కురియడంతో మహబూబాబాద్–భద్రాచలం ప్రధాన రహదారిపై కొత్తూరు(జీ) శివారు తాట్య తండా వద్ద చెట్టు పెద్ద కొమ్మలు పడిపోవడంతో సోమవారం సాయంత్రం రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

మహబూబాబాద్ రూరల్: మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం గ్రామ ప్రధాన రహదారిపై సోమవారం ఒక పెద్ద చెట్టు విరిగి పడి వాహనదారులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.